
**ఏ తల్లి కన్నబిడ్డకయినా డబ్బు ముఖ్యం. ఉన్నవాడూ, లేనివాడూ దానికోసమే తంటాలు పడతారు ఆఖరుకు శవం కూడా లేచి రావడం— "యిచ్చేవాణ్ణి చూస్తే చచ్చేవాడు లేచి వస్తాడు" అనే సామెతకు సాక్ష్యంగా వుంది.**



బైటకి వచ్చి నిలబడ్డారు. ఆయనను చూస్తూనే అందరూ "ఎక్స్‌ప్రెస్ రైలు" వచ్చేటపుడు ప్యాసింజరు రైళ్ళను ఆపేసినట్లుగా కిక్కురు మనకుండా ఊరుకొన్నారు. ఎందుకూరుకోరు? పెద్ద బిజినెస్ మ్యాగ్నెటు అయ్యె. అంతేగాక ఇందులేరు. అందుగలరు అన్నట్లు కాక ఎందెందు వెదకి చూచినా వారి బంధుజనం కలిగి ఉన్నపుడు ఎందుకూరుకోరు.

రాజశేఖరంగారు అన్నారు. "ఇతని తాలూకు మనుషులెవరైనా ఉన్నారా" అని.

అందరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకొన్నారు. దూరంగా ప్రక్కవారి. జేబులు తడుముతున్న రంగడికి ఈ మాటలు వినగానే ఏదో ఆలోచన తట్టింది. అతను జనాన్ని తోసుకుంటూ ముందుకు వచ్చి

# ఏ తల్లి కన్న బిడ్డో

## నందిగం రాజ్యలక్ష్మి



అలా బ్యాంకుకి వెళ్ళి కాష్ కట్టి వద్దామను కొని బైలుదేరిన రాజశేఖరంగారు ఇలా బారుకు వెళ్ళి మత్తుగా సేవించి బ్యాంకు వైపు బయలుదేరారు. మిట్ట మధ్యాహ్నం కావటమువలన రోడ్డుమీద పెద్దగా జన సంచారం లేదు. రాజశేఖరంగారు కారు స్పీడుగా నడుపుతున్నారు. అతని చుట్టూ ఉన్న ప్రపంచం అతని ధాటికి వెనక్కి పారిపోతోంది. ఫుట్‌పాత్ షాపులు మొదలుకొని పెద్ద పెద మేడలు రోడ్డు ప్రక్కనున్న చెట్లు ఆ కారు స్పీడుకి వెనక్కి పారిపోతున్నటనిపించింది. రాజశేఖరం గారికి తాను చాలా బలవంతుడననిపించి నవ్వుకున్నాడు.

ఇంతలో అతని కారు కెదురుగా ఒక మనిషి పరుగెత్తుకొచ్చాడు షడన్‌గా. బ్రేకు వేసి కారు ఆపడానికి ప్రయత్నం చేశారు. కాని లాభం లేకపోయింది.

నాలుగు వైపులనుంచి జనం పరుగెత్తు కొచ్చారు. క్రింపడిన మనిషి నోట్లోంచి రక్తం కారుతోంది. తలా ఒకరకంగా మాట్లాడుతున్నారు.

"దెబ్బబాగా తగిలినట్లుంది. వెంటనే హాస్పిటలుకు తీసుకువెళ్ళండి" అన్నారు కొందరు.

"అయినా కన్నూమిన్నూ కానకుండా కారు నడపడమేమిటి?"

"తాగి ఏమైనా తూలుతున్నాడేమో చూడండి."

"కొత్తగా కారు నడుపుతున్న మొహం లాగుంది" అని మరికొందరు.

రాజశేఖరంగారు కారు తలుపు తీసుకొని క్రింద పడివున్న మనిషిని చూసీ చూడగానే భోరున ఏడవడం మొదలుపెట్టాడు. రంగడి ఏడుపు వినగానే మరోవైపునుంచి పాతిక సంవత్సరాల యువతి. ఒక మునలతన్ని వెంటబెట్టుకొచ్చి, క్రిందపడివున్న మనిషిని చూడటంతోటే ఎడవటం మొదలు పెట్టారు. రంగడు ఒకక్షణం ఆశ్చర్య పోయినా ఏడ్వడం మాత్రం మానలేదు.

"ఊరుకోండి ఏం జరిగిందని మీ ఏడుపులు" అని తీవ్రంగా అన్నారు రాజశేఖరం గారు.

"ఏదో జరగాలాబాబూ? ఏం జరగాలో అదే జరిగిందికదా!" అని మరింత బిగ్గరగా ఏడ్వసాగారు వాళ్ళు.

చివరికి ఎలాగోలా నలుగురూ కలిసి వాళ్ళని సమాధాన పరిచారు.

ఆ తర్వాత అంతా కలిసి క్రిందపడిఉన్న

మనిషిని కార్లోకి జేరవేశారు. ఆ మనిషిని తాకిన వాళ్ళందరూ షాక్ తిన్నట్లయినారు కర్రలా బిగుసుకు పోయింగతని శరీరం. లాభంలేదు అయిపోయింది అనుకున్నారు. కాని ఎవ్వరూ ఆ మాట పైకి అనలేక పోయారు.

రాజశేఖరంగారికి కూడా అతను బ్రతికి ఉన్నాడన్న నమ్మకములేదు. ఎలాగోలాగా ఈపీడ వదిలించుకొని తన పని తాను చూసుకోవాలనుకొన్నారు.

కారు బయలుదేరింది. రాజశేఖరంగారు తప్ప మిగతావాళ్ళంతా భోరున ఏడుస్తున్నారు. ఊరు చివరికి వచ్చిన తర్వాత కారు ఆపి వెనక్కి తిరిగారు. రాజశేఖరం గారు చచ్చిన మనిషిని చూసి గతుక్కుమన్నారు, చచ్చిన వాడు తనను సాధించడానికి అలా తన వాళ్ళతో రక్తపుమరకలతో భయంకరంగా తయారయి తనని వెక్కిరిస్తున్నట్లనిపించింది.

రాజశేఖరంగారు మిగతావాళ్ళను ఉద్దేశించి ఇలా అన్నారు. "చూడండీ అయిపోయిందేదో అయిపోయింది. దాన్ని గురించి బాధపడటం అనవసరం. పగిలిపోయిన గాజుసామాను, చచ్చిపోయిన మనిషి తిరిగి రావటం జరగదు. ఏవో ఇహ బ్రతికున్న వాళ్ళయినా భవిష్యత్తుకి మంచి మార్గం వెతుక్కోవాలి. ఈ ప్రపంచంలో ఎవరూ శాశ్వతంకాదు. ఎవరైనా బ్రతికినన్నాళ్ళు బ్రతుకుతారు. ఆ తర్వాత బ్రతికున్నవాళ్ళు చచ్చిన వాళ్ళకోసం బాధపడతారు. ఇదైనా ఎన్నో రోజులు వుండదు. అలనాటు పదేంతవరకే. మనకు స్వాతంత్ర్యం సంపాదించిన మహాత్ముడు లాంటివాడే పోయాడు. అలాగని మనకు స్వాతంత్ర్యము పోయిందా? లేక వారితో పాటు మనము పోయామా? ఎందుకు పోతాం. మన ఆయువు మూడినప్పుదే మన్నము పోతాము"

"అదేమిట బాబయ్యా, అలాగంటారు. నా తమ్ముడు చచ్చి నేను ఏడుస్తుంటే. వాడేదో సద్యోగ ఉద్యోగం చేస్తే చేతికింత ఆసరాగా ఉంటాడని ఎంతో ఆశపడ్డాం - అని ఆవేశంగా పలికి తిరిగి ఏడవడం మొగలు పెటాడు రంగడు.

రొంట్టె నేతిలో పడింగనుకొన్నారు రాజశేఖరంగారు..

అదే బాబు నేను అంటున్నదికూడా. మనము పిల్లల్ని కంటాము కాని వాళ్ళ రాతల్నికంటామా? భూమ్మీద జీవుడు పడ్డాడు అంటేనే మనలో ఏదో ఆశ మొలకెత్తుతుంది. ఆ జీవుడు పెరిగినకొద్దీ మన ఆశలు పెరుగుతూనే వుంటాయి. ఇప్పుడు ఆ ఆశలు తెగిపోయాయి. కాబట్టి వేరే ఏదైనా మార్గం చూసుకోవలసిన అవసరం వుంది.

ఈ మాటలు వినటంతోటే ముసలతనికి బాగా కోపంవచ్చింది. "చెట్టంత కొడుకుని కారు కిందేసి నలిపిందిగాక ఏటయ్యా మీరు మాట్లాడేది. మేము పెద్దోళ్ళం మేము ఎంజేసినా సెల్లుబడి అయితదనేగా మీరు యిట్టా మాట్లాడుతుండారు."

"మమ్మల్ని ఇక్కడికెందుకు తీసుకు వచ్చారు" అంది ఆ అమ్మాయి కళ్ళు తుడుచుకుంటూ.

"మరి ఏమి చేయమంటావమ్మా? చనిపోయినవాడు ఎలాగో చనిపోయాడు. మరి నన్ను ఏమి చెయ్యమంటారు దానికి నేనైతే బాధ్యుడను కానుగదా? సరె ఇహ యిప్పుడు తప్పు ఒప్పులు ఎంచి మాత్రం


ఉచితము ఉచితము ఉచితము

## తెల్ల మచ్చలు

మా వైద్యము ద్వారా తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. మా వైద్యము ఎంత సఫలమైనదో పరీక్షచేసి చూడండి. రోగ వివరములు మాకు వ్రాసి ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా తెప్పించుకోండి.

## తెల్ల వెంట్రుకలు

పొగడ్త కాదు, మా ఆయుర్వేద తైలము వాడుటవలన వెంట్రుకలు తెల్లబడుట ఆగిపోయి సమూలంగా నల్లగా మార్చును. ఈ తైలము మెదడు మరియు కండ్ల బలహీనతలకు లాభదాయకమైనది. వేలమంది ప్రజలు దీనిని వాడి, లాభము పొందియున్నారు. ఒక సీసా వెల రు. 10/- 3 సీసాల వెల రు. 28/- పోస్టేజి అదనం

MRITYUNJAY SUDHA OWSHADHALAYA,
(A.J) (P.o) Katrisari (Gaya



## రు. 8/-లకు మాత్రమే ట్రాన్సిస్టర్




ప్రపంచంలో ఎక్కడికయినా తీసుకువెళ్ళగల మృదు మధురమైన ధ్వనినిచ్చే పోర్టబుల్ పాకెట్ ట్రాన్సిస్టర్ ఫైవ్ స్టార్ ఎంటర్‌ప్రైజెస్ స్కీము క్రింద రు. 8/- లకు మాత్రమే పొందండి. ఈ గొప్ప సదవకాశమును వినియోగించుకొనండి మీ పూర్తి అడ్రసు ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రం వ్రాస్తూ 40 పై॥ల పోస్టల్ స్టాంపులు పంపండి.

FIVE STAR ENTERPRISES (AJW)
B-6/68, Safdarjang Enclave
New Delhi-110016.



## రు. 5000-00 విలువగల బహుమతి గెలవండి

ఎంట్రీ ఫీజు లేదు. ముగింపు తేదీ : 30-6-1978

సహాయమునకు మొత్తం 42

| | | | |
|---|---|---|---|
| 14 | 4 | 17 | 7 |
| 5 | 9 | 16 | 12 |
| 15 | 11 | 6 | 10 |
| 8 | 18 | 3 | 13 |

మొదటి బహుమతి : జెమ్ టెలివిజన్, వెస్పా స్కూటర్ లేదా రు. 3000/- నగదు. రెండవ బహుమతి : టేపురికార్డర్ లేదా రికార్డ్ ప్లేయర్. మూడవ బహుమతి : (250 లేదా ఎక్కువ) జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్, అమెరికన్ డిజైన్డ్ చీరలు, టెరీకాట్ పాంట్‌పీస్ లేదా లేదా పోలియస్టర్ షర్ట్ పీస్ సగం ధరపై. మొదటి బహుమతి మరియు రెండవ బహుమతి ఇతరవాటిలో వేరుగా వున్న దానికి ఇవ్వబడును. అదే విధంగా వున్నదానికి మూడవ బహుమతి. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది మరియు చట్టబద్ధమైనది. తెల్లకాగితంపై నమూనాలో వున్న రీతిగా పదహారు గళ్ళుగీచి 5 (ఐదు) నుంచి 20 (ఇరవై) వరకుగల అంకెలను ఒకసారి మాత్రమే ఉపయోగించి నిలువుగా, అడ్డముగా అయిమూలగా ఎటు కూడినా మొత్తం 50 (ఏభై) రావలయును. ఫలితాలు ప్రకటించిన తరువాత గెలిచినవారికి పోస్టేజి, ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. ఇంటిమేషన్ లెటరులో తెలియపర్చిన విధంగా బహుమతులు పంపబడును. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మొదటగా అందుకున్న ఎంట్రీకు స్పెషల్ బహుమతిగా రు. 101/- నగదు ఇవ్వబడును

HINDUSTAN TEXTORIUM (KV)
Post Box No. 1587, Delhi-110006.

లాభం ఏముంది. ఎటు తిరిగి ఇప్పుడు ఏం జేయడమనేదే సమస్య "

ముసలాయన ఏదో మాట్లాడుదామనుకొన్నాడు. కాని ఏం మాట్లాడినా విషయాన్ని పొడిగించడమే అవుతుంది అని అనుకొని ఊరుకొన్నాడు. కాని రంగడు మాత్రం ఈ అవకాశాన్ని విడుచుకోకుండా తన అభిప్రాయాన్ని పరోక్షంగా వెలిబుచ్చాలనుకున్నాడు.

"మీరు పెద్దోళ్ళు బాబూ, మీరు సెప్పేటోణ్ణి కాను. ఆ చచ్చిపోయినవాడిని చూశారుగందా వాడే బాబు మా యింటికి ఆశ. వాడిని చూసుకొనే మేము కష్టాలన్నీ మరిసిపోయినం. ఇయ్యాలటికి కాకపోయినా రేపటికైనా ఉద్యోగం వస్తది. అప్పటికయినా తీరకపోతదా అని ఆశతో బతుకుతుండాం బాబు. ఇగ వాడేపోయిండు మా కష్టం మాతోటే. మేం చచ్చేదంక వుంటది బాబూ" అని అంటూ వుండగా చివరికి అతని కంఠం దుఃఖంతో పూడుకుపోయింది.

రాజశేఖరంగారు ఏమీ మాట్లాడలేక పోయారు. అలాగని వారు పశ్చాత్తాపపడ్డారని అనుకోవడానికి వీలులేదు. రేటు పెద్దగా వుంటుందేమోనని బాధపడ్డారు.

సంతాపం ప్రకటించినట్లుగా రెండు నిముషాలు మౌనం వహించి రేటును గురించి ఎలా మొదలుపెట్టాలో ఆలోచించారు.

రాజశేఖరంగారు తన గొంతు కాస్తంత తగ్గించి "మీ విషయం వింటూంటే నాకె చాలా బాధగా వుంది. ప్చ్! మనం ఏం చేయగలం భగవంతుడు చేసిన అన్యాయానికి. అయినా అదృష్టమనేది ఒకరితో వచ్చేది ఒకరితో పోయేది మాత్రం కాదు. నేను పదిహేను వందల రూపాయలు ఇస్తాను" అని అర్ధోక్తిలో ఆగిపోయారు.

"ఎలాగో సరిపెట్టుకోమంటారు" తీక్షణంగా అన్నాడు రంగడు.

రాజశేఖరంగారి గొంతులో వచ్చి వెలక్కాయ పడ్డట్టయింది. ఈ విషయం కాస్తలో వదిలేట్టు లేదనిపించింది.

"సరిపెటుకోపోతే నేను ఇప్పుడే ఈ కారు తీసుకువెళ్ళి పోలీసు స్టేషను ముందు ఆపుతాను. వాళ్ళు పంచనామాచేసి శవాన్ని పోస్టుమార్టమ్‌కని హాస్పిటలుకు పంపుతారు. చివరికి నామీద కేసుపెట్టి, శవాన్ని కోసిన తరువాత గాని వాళ్ళు మీకు ఈ శరీరాన్ని అప్పజెప్పరు." అని కాసేపాగి "మా బావమరిది హాస్పిటలు సూపరెండెంటు. మా అబ్బాయి S.p." అని ఇహ మిఇష్టం అన్నట్లు వాళ్ళవైపు చూశారు.

ముగ్గురూ ఆశ్చర్యపోయారు. వ్యవహారం బెడిసికొట్టేట్టుందనిపించింది వాళ్ళకు.

ఆ తర్వాత రాజశేఖరంగారు తన రేటును మూడు వేలకు పెంచారు. ఈ విషయానికి ముగ్గురూ ఆమోదం తెలపడంతో రాజశేఖరంగారు తన దగ్గరున్న చిల్లరడబ్బు మూడు వేలూ, కార్లో ఉన్న దుప్పటితో సహా ఒక దిండు కూడా వాళ్ళకిచ్చి వేశారు. అంతా కలిసి క్రింద దుప్పటి పరిచి శవాన్ని తీసుకువచ్చి పడుకోబెట్టారు.

రాజశేఖరంగారు కారు స్టార్టు చేసుకు వెళుతూ అనుకొన్నారు వీళ్ళని తేలిగ్గా మోసం చేశానని.

రాజశేఖరంగారు వెళ్ళడంతోటె రంగడు డబ్బు దిండుసంచిలో పెట్టి మిగతా ఇద్దరివైపు చూశాడు.


*మీ అబ్బాయి చదువు- ఉజ్వల భవిష్యత్తు- త్వరపడండి!*

*గవర్నమెంటు అడ్మిషను పరీక్షలు పాసై స్కాలర్ షిప్‌తో చదువు!*

షరా : షెడ్యూలు జాతుల వారికి డెఫెన్స్ సర్వీసులో వున్న వారికి ప్రత్యేక రిజర్వేషన్లు.

హైదరాబాద్, ఋషివాలీ,పబ్లిక్ స్కూల్సు. తాడికొండ, సర్వేల్లి, హిందూపూర్ రెసిడెన్సియల్ స్కూల్స్ డెహరాడూన్ మిలటరీ కాలేజీ- ప్రవేశ పరీక్షలకు వెంటనే చేర్చండి.

స్థాపితము : *1962* ఫోన్ : *22084*

# శ్రీ విద్యా విహార్
## (ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)

రింగు రోడ్, లలితానందనగర్,

నవభారత్ గెస్ట్‌హౌస్ దగ్గర, గుంటూరు-6.

పట్టణ వాతావరణమునకు దూరముగా ప్రశాంత వాతావరణము. బాల బాలికలకు ఇంటిని మరపించు చక్కని హాస్టలు వసతి కలదు

ఇంకనూ నర్సరీ నుండి 10వ తరగతి వరకు

ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో బోధన

స్థానికులకు స్కూలు బస్సు సౌకర్యము కలదు.

వివరములకు వెంటనే ఉచిత ప్రాస్‌పెక్టస్‌కై వ్రాయండి.

ప్రిన్సిపాల్ డైరెక్టర్

యం. వి. పూర్ణచంద్రరావు, B. A. B. T; యం. వి. రామకృష్ణారావు

SAVITA

# తెల్ల మచ్చలు

మా వ్వపత్రికా బూటి తెల్లమచ్చరంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 వెలలకు ఒక పీసా ఉచితంగా ఇవ్వబడును.

## తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేశ్‌రంజన్' ఆయుర్వేదిక్ పెంటడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న పత్యీ వాపసు. ధర రు. 12/-.

SHYAM AYURVED BHAVAN (S.5)
P. O. Katri Sarai (Gaya)



## "ఆంధ్ర జ్యోతి" దిన పత్రికనే చదవండి.



**RALLI-MIX Deluxe.**



ఇండియాలో కెల్ల అత్యంత శక్తివంతమైన మోటారుగల

రాలి మి క్స

డీలర్లు : స్టోన్ ఏజన్
ఏలూరురోడ్డు, విజయవాడ-2

Suvarna


నాళ్ళ మధ్యలోరెండు నిముషాలు మౌనం తాండవించింది.

* * *

ఆగయ్యా వయస్సు అరవై ఏళ్ళపైబడింది. అతనికి ఊహ తెలిసినప్పట్నుంచి ఒకే వూళ్ళో ట్రాన్స్‌ఫర్‌లు లేకుండా అడుక్కుతింటున్నాడు. అందరికీ తల్లి దండ్రులున్నట్టే అతనికూడా చిన్నప్పుడెప్పుడో తల్లీ తండ్రీ ఉన్నట్టు జ్ఞాపకం. డాక్టరు కొడుకు డాక్టర్ అయినట్లు. లాయరు కొడుకు లాయరు అయినట్లు. ఆడిటరు కొడుకు ఆడిటరు అయినట్లు ఆగయ్య తండ్రి అడుక్కునేవాడు కాబట్టి ఆగయ్యకూడా అడుక్కునేవాడే అయ్యాడు. ఆగయ్య అయిదు సంవత్సరాల వయస్సప్పటి నుంచి అడుక్కోవడం మొదలుపెట్టాడు. అప్పట్లో అతనికి బాగానే గిట్టుబాటయ్యేది. తాను తినగా మిగిలినది అవ్వ, అయ్యలకు ఇచ్చేవాడు. ఆగయ్య పెద్దవాడౌతున్నకొద్దీ అతని మిగులు తరుగుచూ రాసాగింది. ఎప్పుడైతే అతని సంపాదన మిగులంటూ లేకుండా పోయిందో అప్పుడే అతని తల్లి దండ్రి అంటూ లేకుండా పోయారు. ఆగయ్య ఇంటికి వచ్చినప్పుడు తన అవ్వ అయ్యలు లేకపోవడం చూసి ఆహారానికి వెళ్ళినపక్షి తిరిగి వచ్చినప్పుడు గూట్లో పిల్లలు లేకపోతే ఏడ్చినట్టుగా ఏడ్వలేదు కాని అతను మాత్రం అనుకొన్నాడు. అడ్డాలనాడు తల్లీ, దండ్రీ కాని గెడ్డాలనాడు ఎందుకని. అటు తర్వాత అతను వయస్సులో పెద్దవాడు అవుతున్నకొద్దీ అడిగితే పెట్టేవాళ్ళు కూడా తక్కువయిపోయారు. ఎవరిని అడిగినా "పని చేసుకొని బ్రతకలేవా" అని అనేవాళ్ళు. చివరికి బల్లక్రింద చేతులు పెట్టే వాళ్ళు సహితం ఈ మాటే అనేవాళ్ళు. అడుక్కోవడంవల్ల వచ్చింది సరిపోక ఆగయ్య అడుక్కోవడానికి వెళ్ళినప్పుడు ఏవైనా చిన్నా, పెద్దా వస్తువులు కనిపిస్తే మాయం చేసేవాడు. యిలా చేస్తుండగా ఆగయ్య పట్టుబడి రెండు సంవత్సరాలు జైలుపాలయ్యాడు. బారెడు జుట్టూ బాగా పెరిగిన గెడ్డం మీసాలతో అతను జైలు నుంచి బైటకు వచ్చాడు. బైటకు వచ్చిన తర్వాత మళ్ళీ అడుక్కోవడం మొదలుపెట్టాడు. అతను వేషము అంతా జనంలో ఉన్న భయభక్తుల వల్ల అతని వృత్తికి లోటు లేకుండా కొనసాగింది.

రోజు మాదిరిగానే ఉదయాన్నే ఆరోజు కూడా ఆగయ్య అడుక్కోవడానికి బైలుదేరాడు. ఒక వీధి చుట్టేసేసరికి అతనికి సరిపడా భోజనం దొరికింది. అది తినేసి సాయంత్రానికి కావలసిన భోజనం కోసం అడుక్కోవడానికి ఇంకో వీధిలోకి వెళ్లాడు. ఇలా చేయటంవల్ల తాను మళ్ళీ సాయంత్రం అడుక్కోవడానికి రావటం తప్పుతుంది అనేది అతని వుద్దేశం. అడుక్కోవడం పూర్తి కాగానే తిరిగి అతను వుంటున్న స్థలానికి బైలుదేరాడు.

అతను ఒక కూలిపోయిన ఇంట్లో ఉంటున్నాడు. ఆ ఇంటి వెనక అంతాకూలిపోయినా వసారా మాత్రం నిక్షేపంగా ఉంది. ఆగయ్య ఆ వసారాలో తల దాచుకుంటున్నాడు. అతనితో పాటు సావిత్రి కూడా అదే వసారాలో ఉంటోంది. వీరిద్దరే కాక మరో ఇద్దరు కూడా ఆ వసారాలోనే ఉంటారు. సావిత్రిని గూర్చి ఆగయ్యకు ఏమి తెలియదు. 17 ఏళ్ళ వయసప్పుడు సావిత్రి ఆ వసారా చేరింది. సావిత్రి క్రితంలో గడచిన 17 ఏళ్ళ గూర్చి ఎప్పుడూ ఆలోచించేదికాదు. అందుకే సావిత్రి గురించి ఏమి తెలియదు. అంతకు ముందు సావిత్రి పేరు ఏమిటోగాని ఆ వసారా చేరినప్పటి నుంచి సావిత్రికి పతివ్రతలంటె వున్న కక్షకొద్దీ "సావిత్రి" అని పేరు పెట్టుకొంది. సావిత్రి సానిగా బ్రతుకుతోంది.

ఆగయ్య మెయిన్ రోడ్డు కొచ్చేసరికి సావిత్రి ఎదురుపడింది. సావిత్రి నీరసంగా నడిచి వస్తోంది. సావిత్రిని చూసిన ఆగయ్య "ఏందే సావిత్రి అట్లున్నావే" అని ప్రశ్నించాడు.

"రాత్రి చాలా పొద్దుపోయిన తర్వాత బేరం కుదిరింది బాబా. వాడు ఆడింటికే రమ్మని తీసుకుపోయిండు. తెల్లారుతుండగా ఆడి పెళ్ళాం వచ్చింది. అది నన్ను తిట్టి ఆగం, ఆగం చేసి ఎల్లగొట్టింది. అడనుంచి స్టేషనుకాడ ఏమైనా బేరము దొరుకుతుందేమోనని చూసి, చూసి తిరిగి వస్తుంటాను" అంది సావిత్రి. సావిత్రికి మొదటనుంచి ఇంతే బేరాలు సరిగా దొరకవు. ఎందుకంటే సావిత్రి అందంగా కనిపించదు.

ఆ తర్వాత ఆగయ్య తన దగరున్న అన్నం సావిత్రికి ఇచ్చాడు. సావిత్రి ఆవురావురుమంటూ అన్నం తినేసి ప్రక్కనే ఉన్న హోటల్లో నీళ్ళు అడిగి తీసుకొని చెయ్యి కడుక్కుంది. అప్పుడే ఆ ప్రదేశంలో యాక్సిడెంటు జరిగింది. అయినప్పటికి వాళ్ళు యాక్సిడెంటును గురించి పట్టించుకోలేదు. ఎప్పుడైతే రంగడి గొంతు వినిపించిందో అప్పుడే వాళ్ళు అటుకేసి వెళ్లారు. పరిస్థితి అర్థం కాగానే వాళ్లు అతనితో ఏకీభవించారు.

రంగడూ వీళ్ళింటున్న వీధిలోనే వుంటున్నాడు. పాపం పున్నెం అనే వాళ్ళంతా అగయ్య ఎరిగున్న వాళ్ళే కావటం మూలాన ఆగయ్య రంగడితో ఈ విషయంలో వెంటనే ఏకీభవించటం జరిగింది. ఇకపోతే సావిత్రికి, రంగడికి చీకటి సంబంధం మాత్రమే వుంది. ఎవరినైనా మోసం చేయాలనుకునే వాళ్ళంతా వాళ్ళ అనుకునేపని పూర్తిచేసే వరకు చాలా సన్నిహితంగా కలిసిపోతారు. వీళ్ళకి ముందుగా ఎలాంటి ఒడంబడికలు అవసరం లేదు అలాగే. ఇప్పుడు వీళ్ళు ముగ్గురు కూడా ఇంత సన్నిహితంగా కలిసిపోవటానికిగల కారణం ఇదే.

"ఈ డబ్బుని సమానంగా పంచుకుందాం" అంది సావిత్రి. టక్ ఇచ్చిన బుద్ధి ఈ ఐడియా నాకే ముందొచ్చింది. కాబట్టి నాకు ఎక్కువ రావాలి" అన్నాడు రంగడు.

"అది అట్టా ఉండనియండి. ఇప్పుడు ఈ శవాన్ని ఊరంతా తిప్పి దీని దానానికని చెప్పి అడుక్కుందాం" అన్నాడు ఆగయ్య.

"మరి దానం చేయొద్దా" ఆశ్చర్యంగా అంది సావిత్రి. ఏరాత్రికో నల్లయో, యాభైయ్యో పడేసి దానం చేసేస్తేపోదా తేలిగ్గా అన్నాడు ఆగయ్య.

రంగడు వెళ్ళి ఒక నిచ్చెన తెచ్చాడు. ఆ నిచ్చెన పైన ఒక వైపు దిండు వేసి దుప్పటి పరిచారు. ఆ శవాన్ని ఆ నిచ్చెన పైన పడుకోబెట్టారు. ఆ పాడెను రంగడు ఆగయ్య మోస్తూ నడుస్తుంటగా వాళ్ళతో నడుస్తూ బైలుదేరింది సావిత్రి. వాళ్ళు వీధి, వీధి తిరిగారు హృదయ విదారకంగా ఏడ్చారు ఏడ్చినఏడుపుఏడవకుండాఏడ్చారు. ఇది చూసిన వాళ్ళు డబ్బులు పడజల్లారు. ఎట్లా అయినా ఈ మనుషులు బ్రతికివున్ననాడు చూపని సానుభూతి చచ్చిన నాడిట్లా చూపిస్తారు గదా. అందుకే వాళ్ళకి గిట్టుబాటయింది. రాత్రి పదున్నర అవుతుండగా వాళ్ళు శవాన్ని తీసుకువచ్చి మెయిన్ రోడ్డు మీద పెట్టి దానిచుట్టూ కూర్చుని ఏడుస్తూ అడుక్కోవటం మొదలుపెట్టారు. ఆ రోడ్డున ఇటూ అటూ వెళ్తున్నవాళ్ళు పైసలో, పణమో వేశారు. రాత్రి పన్నెండు అయ్యేసరికి ఆ రోడ్డు పైన పిట్టపురుగు లేకుండా పోయింది. ఈలోపున రంగడు రెండుసార్లు వెళ్ళి చిల్లరనంతా నోట్లుగా మార్చుకు వచ్చి దిండు సంచిలో పెట్టాడు. వాళ్ళంతా వీలు చూసుకొని మూడుసార్లు టిఫిన్ లు చేశారు. రోడ్డు మీదపడ్డ డబ్బుల్ని ఏరి తీసుకువచ్చి వాళ్ళు దిండు సంచిలో పోశారు. ఇంకా రోడ్డు పైన ఏరవలసిన డబ్బు కొంత వుంది. అవి ఏరుకుంటూ వాళ్ళు ఇలా అనుకోసాగారు.

"ఎట్లా పంచుకొందాం" ఆగయ్యని ఉద్దేశించి అన్నాడు రంగడు.

"ఏముంది నూటికి సగలభై వంతు నీది. మిగతాది మేము చెరిసగం పంచుకుంటాం" అన్నాడు ఆగయ్య. దీనికి రంగడు అమోదించాడు.

"మరి ఈ శవాన్ని ఇప్పుడే దానం చేద్దామంటావా." అంది సావిత్రి.

"దాన్ని దానం చెయ్యాలేటి. ఆ పనేదో మునిసిపాలిటీ వాళ్ళే చూసుకొంటారు ఊరు చివర పడేస్తే" అన్నాడు రంగడు.

•ఏ తల్లి కన్న బిడ్డో• అనుకొందిసావిత్రి.

నయాపైసా కూడా మిగల్చకుండా రోడ్డు మీదవున్న డబ్బులన్నీ ఏరేసిన తర్వాత వెనక్కి తిరిగారు వాళ్ళు.

ఆశ్చర్యం. అక్కడ శవంతో పాటూ ఆ దిండు సంచి కూడా మాయం అయింది.

అది శవం కాకపోతే తప్పు యిలా జరగటానికి వీలులేదు. ★

## పాల పోళీలు

కావలసినవి :— గోధుమపిండి : ½ కిలో, పాలు : ఒక లీటరు, ఎండు కొబ్బరి : ¼ కిలో, నెయ్యి ¼ కిలో సీమ బాదం పప్పులు, ఏలకులు.

ఎండుకొబ్బరిని చిన్న చిన్న ముక్కలుగా చేసి నెయ్యిలో ఎర్రగా వుండేటట్లు వేయించాలి. అందులో సీమ బాదం పప్పు, పంచదార, ఏలకుల పొడి కలిపి వుంచుకోవాలి. గోధుమ పిండితో పూరీల మాదిరిగా చేసి నేతిలో వేసి, వెంటనే మరుగుతున్న పాలలో ముంచి వెంటనే తీసెయ్యాలి. ఆ పూరీల్లో కొబ్బరి, సీమబాదంల మిశ్రమాన్ని (రెండు స్పూన్లు) వుంచి పూరీని మధ్యకు మడవాలి. ఇవి వెంటవెంటనే తింటే ఎంతో బాగుంటాయి

—కె. సీత, శ్రీకాకుళం


# రూ. 88,888·88 గెలవండి!!

* ఆల్ కరెక్టు : రు. 55,555,55
* మొదటి 3 క్లూలు కరెక్టు రు. 33,333,33

* ప్రవేశ రుసుము : 1 కూపను రు. 1–00; 20 కూపన్లు రు. 15–00 "పోటీ నెం. 5"
* ముగింపు : 8–7–78 ఏజంట్లకు ముగింపు : 10–7–78 సొల్యూషన్ : 15–7–78 (ఆంధ్రజ్యోతి డైలీలో)
* ఆల్ కరెక్టు విజేతలకు (ఎంతమందైనా సరే) ఒక్కొక్కరికి రూ 5000/- ప్రత్యేక బహుమతి ఇవ్వబడును.

ఆధారములు : 1) మొట్టమొదట మనదేశంలో ఈ సంవత్సరంలో సినిమాహాలు కట్టబడెను– 1903/1907/1909/1905 2) ఒక రూపాయి నోట్లు ఈ సంవత్సరములో కూడా ముద్రింపబడెను– 1974/1975/1976/1977. 3 కాంగ్రెసు ఈ సంవత్సరములో కూడా అధికారములో నుండెను– 1968/1969/1970/1971/1972. 4) ఈ సంవత్సరంలో చిత్రములు విడుదలయ్యెను– 1978/1977/1976/1975 5) వరదలు ఈ సంవత్సరములో కూడా వచ్చెను– 1956/1958/1959/1960. 6) "భారతరత్న" బహుమతి ఈ సంవత్సరములో గవర్నమెంటుచే యివ్వబడెను- 1954/1955/1956/1957.

నియమ-నిబంధనలు ; 1) తెల్లకాగితముపై మీరు కోరుకున్న జవాబులు వరుసగా వ్రాసి పంపండి, 2) ప్రవేశ రుసుము బ్యాంకు డ్రాఫ్టు/మనియార్డరు/I.P.O./క్యాషు రశీదువ్వారా పంపుతూ, మనియార్డరు రశీదు మీ కూపన్లతో జతపర్చండి. 3) విజేతల లిస్టు కొరకు 0 50 పైస స్టాంపులు పంపండి. 4) మీ కూపన్లు, ప్రవేశ రుసుము ఈ క్రింది అడ్రసునకు పంపండి

TRIMURTI ENTERPRISES (Regd) (P·o) MIHIJAM-815354 (Bihar)

గమనిక ; మా పోటీదారుల కోరికపై ముగింపు తేదీ ; 24-6-78 నుండి 8-7-78 వరకు పొడిగించబడినది. మా కొత్త ఏజంటు : శ్రీ ఆర్. శేషగిరిరావు పి. పి. ఆర్. బిల్డింగ్స్, భీమవరం.